మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 01 జూలై 2024 పేజీలు 8

## చెంచు మహిళా ఈశ్వరమ్మకు

## లక్ష రూపాయల చెక్ ను అందజేసిన

### - మంత్రి జూపల్లి కృష్ణారావు





**మేజర్ న్యూస్,పెంట్లవెల్లి :** హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొలచింతలపల్లి గ్రామ ఆదివాసీ మహిళ ఈశ్వరమ్మకి లక్ష రూపాయల చెక్ ను మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు నేడు అందజేశారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని మంత్రి జూపల్లి గారు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత మహిళా, ఆమె కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి గారు ఇంతకుముందే భరోసానిచ్చారు. మరో 3 లక్షల రూపాయాలు త్వరలో అందజేస్తామని మంత్రి గారు తెలిపారు. వారి పిల్లలకు ఉచిత విద్యను అందిస్తామని, అందుకు అయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని ఇంతకుముందే హామీనిచ్చారు.

## మరికల్ కు ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలి.

### - పోలేమోని రమేష్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం కు నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల వెంటనే మంజూరు చేయాలని మరికల్ మండల బీజేపీ ఉపాధ్యక్షులు పోలేమోని రమేష్ డిమాండ్ చేశారు. అదివారం మరికల్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మరికల్ మండలం 2016లో నూతన మండలంగా ఏర్పాటు కావడం జరిగిందని, మరికల్ మండలం ఏర్పడి సుమారుగా 8 సంవత్సరాలు అవుతున్న ఇంత వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం సిగ్గుచేటు అని ఏద్దేవ చేశారు. దీనికి కారణం మరికల్ పట్టణ ప్రజాప్రతినిధులు తమ స్వార్థం కోసం ఆలోచిస్తున్నారు తప్ప నిరుపేద విద్యార్థుల గురుంచి అలోచించడం లేదని మడ్డిపడ్డారు. మరికల్ ప్రధాన కూడలి అయినప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మరికల్ మండలం పక్కన ఉన్న ధన్వాడ, దేవరకద్ర మండలాల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఉన్నాయని తెలిపారు. మరి మరికల్ కు మాత్రం జూనియర్ కళాశాల లేకపోవడం ప్రజా ప్రతినిధుల వైఫల్యమే కారణమని తెలిపారు. నారాయణపేట ఎమ్మెల్యే వెంటనే స్పందించి మరికల్ కు ప్రభుత్వ జూనియర్ కళాశాల తీసుకొని రావాలని కోరారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి శెట్టి మహేష్, బీజేపీ సీనియర్ నాయకులు వైడి గుప్తా, ఎస్. మోహన్ రెడ్డి, రాజేష్, నిఖిల్, ఆనంద్, రాజు గౌడ్, సురేష్, నరేష్, రమేష్, రవి ప్రకాష్, సూరిటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో భారీ వర్షం గ్రామంలో ప్రమాదవశాత్తుగా మట్టిమిద్దెలు

### - పంట పొలాల వెంట పయాణం అవుతున్న రైతన్నలు







**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు వరుణ దేవుడు కరుణించడంతో పంట పొలాలు వెంట రైతన్నలు. తమ ఎద్దుల నాగల్లను పట్టుకుని వెల్లి. విత్తనాలు వేయడం దంతే కొట్టడం పంట పొలాల్లో నిమగ్నం అవుతూనారు. అదేవిధంగా వర్షాలు కురవడంతో గ్రామంలోని. వృధాగా ప్రమాదవశాత్తుగా ఉన్నటువంటి మట్టి మిద్దెలు ఉన్నాయని అధికారులు గమనించి వాటిని తొలగించాలని కాలనీవాసులు గ్రామ ప్రజలు కోరుతున్నారు. స్థానిక హరిజనవాడ మైసమ్మ గుడి దగ్గర ఉన్నటువంటి మట్టి మిద్దను తొలగించాలని వారు తెలిపారు. అదేవిధంగా బొడ్రాయి దగ్గర ఉన్నటువంటి మట్టిరోడికి ఇరువైపులా కంపాలు పేర్కొన్న ఉన్నాయి. వాటిని కూడా తొలగించి రహదారి పోటీ ప్రజలు నడిచే విధంగా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## అర్హులైన రైతులకు రైతు భరోసా

### - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**చారకొండ, మేజర్ న్యూస్ :** అర్హులైన రైతులకు రైతు భరోసా పథకాన్ని ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఆదివారం పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్ అధ్యక్షతన మహాజన సభ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయంగా రైతుభరోసా పథకం అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు ప్రభుత్వం రైతుల అభిప్రాయ సేకరణ చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఆగస్టు 15 లోపే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రైతు భరోసా పథకం అమలుపై రైతులు తమ సలహాలు, సూచనలను ఎమ్మెల్యే వంశీకృష్ణకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణకు పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, డైరక్టర్లు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు శాలువ, హాలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి రఘునందన్రావు, డివిజన్ అసిస్టెంట్ రిజిస్టర్ బాగ్యమ్మ, పీఏసీఎస్ సీవో వెంకటయ్య, పీఏసీఎస్ డైరక్టర్లు జగన్మోహన్, కొండలయ్యగౌడ్, పాండు, రాజయ్య, పీఏసీఎస్ సిబ్బంది భీమయ్యగౌడ్, ఏఈవోలు వంశీ: రేణుక, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్రాంగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, కాంగ్రెస్పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గణేష్గౌడ్, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు గొరటి శివ. మాజీ జడ్పీటీసీ భీముడునాయక్, జెల్ల కృష్ణయ్య గౌడ్, చంద్రశేఖర్, అశోక్ గౌడ్, పాండుగౌడ్, జేసీబీ వెంకటయ్యగౌడ్, గుండె శివగౌడ్, గజే కొండల్ గౌడ్, బాడిగ జనార్దన్ గౌడ్, శ్రీపతిరావు, జేపాల్, సహదేవ్, ధశరథం, ఆరేళ్ల పర్వతాలు గౌడ్, పల్చ వెంకటయ్య గౌడ్, ప్రశాంత్నాయక్, కుకుడాల శ్రీను. నర్సింహరెడ్డి, చత్నారెడ్డి, వెంకట్ రెడ్డి, బిందాస్ నాయక్, లక్ష్మయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

## ఏ డి ఈ సయ్యద్ చిన్న మబ్బుల్

**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** 01.07.2024 సోమవారం నాడు 132కెవి అలంపూర్ సబ్-స్టేషన్ నుండి వచ్చే 33కెవి ఉండవెల్లి ఫీడర్ పరిధిలోని 33/11కెవి ఇటిక్యాల సబ్-స్టేషన్ కు వెళ్లే 33కెవి టాపింగ్ లైన్లో ఎబి స్విచ్ ఏర్పాటు చేయటం జరుగుతుంది. కావున 33/11కెవి ఇటిక్యాల సబ్ స్టేషన్ కు ఉదయం 08:00 నుండి 11:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏది ఈ చిన్న సయ్యద్ మక్బుల్ తెలిపారు. ఇటిక్యాల సబ్ స్టేషన్ పరిధి లోని ఆయా గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులందరూ పైవిషయాన్ని గమనించి సహకరించగలరు. అని అన్నారు.

# భవనం నుంచి కింద పడి యువకుడు మృతి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన ఆంజనేయులు అనే యువకుడు పొట్టకూటి కోసం హైదరాబాద్ కు పనికి వెళ్లి మృత్యువాత పడిన సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల రెండు నెలల క్రితం హైదరాబాదుకు వెళ్లి భవన నిర్మాణ పనిలో కూలికి వెళ్ళాడు. అయితే భవనం నుంచి గురువారం రాత్రి పడిపోగా శుక్రవారం గుర్తించారు. ప్రమాదంలో తల పగిలి అక్కడికక్కడే చనిపోయాడు. ఆదివారం గ్రామంలోని అంత్యక్రియలు నిర్వహించామని కుటుంబ సభ్యులు తెలిపారు.మృతునికి భార్య ఇద్దరు పిల్లలు అతని కుటుంబాన్ని ప్రభుత్వ మాదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రామని బాలమ్మ మృతికి

## శేరి రాకేష్ రెడ్డి ఆర్థిక సాయం



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని ఈద్గాన్ పల్లి గ్రామపంచాయతీకి చెందిన రామని బాలమ్మ మృతికి సంతాపం తెలిపిన స్థానిక నాయకులు శేరి రాకేష్ రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 10000/-రూపాయల ఆర్థిక సహాయన్ని ఉమ్మడి ఇదిగానిపల్లి గ్రామ యువకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల సంఘం ఆధ్యక్షులు మహేందర్ నాయక్, మాజీ వార్డు మెంబర్ శంకర్,నాయక్, కే.రాజు నాయక్, శంకర్, పీసీసీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కావలి శివకుమార్ , కే సంజు నాయక్, కే. నరేష్ నాయక్, సురేష్ శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారదగడ్డ మఠం ఆస్తుల నిర్వహణపై ప్రజల అభిప్రాయ సేకరణ

- హై కోర్ట్ ఆదేశాల మేరకు కదిలిన యంత్రాంగం
- భక్తుల అభిప్రాయాలను సేకరించిన రాయచూరు జిల్లా కలెక్టర్ సురేష్
- ఉరవకొండ చెన్న బసవేశ్వర స్వామిని పిఠాధిపతిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న భక్తులు
- పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపిన భక్తులు







**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తెలంగాణ,కర్ణాటక,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన భక్తులు అత్యంత ఇష్టంగా కొలిచే శ్రీ నారదగడ్డ చెన్న బసవేశ్వర స్వామి దేవస్థానానికి పూర్వకాలం నుంచి ఆస్తుల వివాదం నెలకొంది. గత 18 సంవత్సరాల క్రితం కర్ణాటక రాష్ట్రం సిర్వార్ తాలూకా కొటేకల్ మఠం దేవస్థానానికి సంబంధించిన శివకుమార్ అనే స్వామి నారదగడ్డ చెన్న బసవేశ్వర మఠం దేవస్థానానికి నేనే పీఠాధిపతినని ఆ దేవస్థానకు సంబంధించిన ఆస్తులన్నీ కూడా , నాకే చెందుతాయని హైకోర్టులో రిట్ పిటిషన్ నెం. 202655/2014 కేసుకు సంబంధించి కలబురిగి హైకోర్టులో పిటిషన్ వేశారు. అట్టి కేసుకు సంబంధించి హైకోర్టు రాయచూర్ జిల్లా కలెక్టర్ మరియు తహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేయగా జూన్ 30 అనగా ఈరోజు కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తహసీల్దార్ సురేష్ మరియు సంబంధిత అధికారులు సూక్షేత్ర శ్రీ నారదగడ్డ చెన్నబసవేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకొని ఆస్తుల నిర్వహణపై విచారణ చెప్పటి భక్తుల అభిప్రాయాలను సేకరించారు. ఇందుకు సంబంధించి భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ కర్ణాటక రాష్ట్రం సిర్వార్ తాలూకా కొట్టేకల్ శివకుమార్ స్వామి వేసిన పిటీషన్ మేము వ్యతిరేకిస్తున్నామని రాయచూరు జిల్లా కలెక్టర్ మరియు సంబందిత అధికారులకు భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. దీనికి సంబంధించి అనంతపురం జిల్లా ఉరవకొండ చెన్న బసవేశ్వర స్వామినె నారదగడ్డ చెన్న బసవేశ్వర దేవస్థానానికి పీఠాధిపతి అని ఆ స్వామి వారిని భక్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాయచూర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భక్తుల అభిప్రాయాలను విన్న తర్వాత ఈనెల 8వ తేదీన హైకోర్టులో జరిగే వాదోపవాదనలు సూక్షేత్ర నారదగడ్డ చెన్న బసవేశ్వర స్వామి మఠం పిటిషన్ కు సంబంధించి ఆస్తుల నిర్వహణపై భక్తుల అభిప్రాయాలను తప్పకుండా హైకోర్టుకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి అయా గ్రామాల ప్రజలు ,బూడిదపాడు,నెట్టెంపాడు,నాగర్ దొడ్డి,ధ్యాగదొడ్డి,పెద్దకురం,అనుగొండ, సర్జాపురం,యాపలదిన్నె, గద్వాల్ , దాదన్ పల్లి, అంకెన్ పల్లి, గడ్డంపల్లి ముసలాయపల్లి తదితర గ్రమాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇండియా టి20 ప్రపంచ కప్ విజయంతో మిడ్జిల్ లో క్రీడాకారుల సంబరాలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన టి20 ప్రపంచ కప్ లో భారత్ చారిత్రాత్మకమైన విజయం సాధించడం పట్ల అహర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మండల కేంద్రంలో మిడ్జిల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులు సంబరాలు జరుపుకున్నారు మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో క్రీడాకారులు కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. సుమారు 17 సంవత్సరాల తర్వాత మళ్లీ ఇండియాకు టి20 ప్రపంచ కప్ అందించిన రోహిత్ సేనను వారు అభినందించారు టీమిండియా స్ఫూర్తితో యువ క్రీడాకారులు తమ లో ఉన్న ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి రాణించాలని క్రీడాకారులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మిడ్జిల్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రతిదాడులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌ల మధ్య ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరింది. ఒకరిపై ఒకరు ప్రతిదాడు లు చేసుకుంటూ తమ ఆధిపత్యాన్ని కాపాడు కునేందుకు ప్రయత్నిస్తు న్నారు. ఆదివారం కార్పోరేషన్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి స్థానిక మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ హాజరు కాగా, మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ తన వర్గీయులతో కలిసి పాల్గొన్నారు. ఈ క్రమంలో మొక్కలు నాటి ఫోటోలు దిగే సమయంలో మేయర్, మాజీ మేయర్ల మధ్య వివాదం తలెత్తింది. ఒకరిపై ఒకరు దూషణలు చేసుకోవడంతో వివాదం కాస్త తారాస్థాయికి చేరింది. ఈ వివాదంలో ఒకటవ వార్డు కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, ఐదవ వార్డు కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్‌రెడ్డిలు పాల్గొని ఇరువురిని సముదాయించే సమయంలో వారిపై కూడా దాడులకు తెగబడ్డారు. ఏకంగా ఒకటవ వార్డు కార్పొరేటర్‌పై దాడి చేసి అతని చొక్కాను సైతం చింపి కులం పేరుతో ధూషించారని ఆయన తెలిపారు. ఐదవ వార్డు కార్పొరేటర్ మోహంపై పిడిగుద్దులు గుద్ధడంతో అతని మొహం రక్తసిక్తమైంది. ఇలా ఊహించని పరిణామం చోటుచేసుకోవడంతో అసలు ఏం జరుగుతుందో అని ఆలోచించేలోపే ఇదంతా ఎమ్మెల్యే సమక్షంలో జరిగినా ఎమ్మెల్యే నోరు మెదప కపోవడం గమనార్హం. ఈ సందర్భంగా ఒకటవ వార్డు కార్పొరేటర్ మాట్లాడు తూ.. తనపై అకారణంగా దాడి చేసి కులం పేరుతో ధూషించడం పట్ల వాపోయారు. వివాదం చోటుచేసుకున్న సమయంలో తాను అక్కడ ఉన్నందుకు ఎమ్మెల్యే అనుచ రులు తనపై దాడి చేయడంతో పాటు విచక్షణ రహితంగా పిడిగుద్దులు గుద్దారని, తనతో పాటు ఐదవ వార్డు కార్పొరేటర్‌పై దాడి చేశారని అన్నారు. ప్రస్తుత మేయర్‌కు తాము మద్దతు ఇచ్చామన్న అక్కస్సుతో మాజీ మేయర్ వర్గీయులు తమపై దాడికి పాల్పడ్డారని అన్నారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. అనంతరం ఒకరిపై ఒకరు రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేసుకున్నారు.

# చెరువు బఫర్ జోన్ లో స్మశాన వాటిక నిర్మాణం

- బఫర్ జోన్ లో చేపట్టిన స్మశాన వాటిక నిర్మాణ పనులను కూల్చి వేస్తాం.
- స్పష్టం చేసిన ఇరిగేషన్ డిఈ శ్రీనివాస్



కీసర, మేజర్ న్యూస్, ( జూన్ 30 ): దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని నాసిమ్ చెరువు బఫర్ జోన్ లో స్మశాన వాటిక నిర్మాణ పనులు చేపడుతున్నారని ఇరిగేషన్ డిఈ పి. శ్రీనివాస్ పేర్కొన్నారు. చెరువు ప్రాంగణంలో చేపడుతున్న నిర్మాణాలను కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు కీసర మండల తహసిల్దార్, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్లకు లేఖ రాశారు. చెరువు ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణాలపై ఇరిగేషన్ అధికారులకు పలువురు ఫిర్యాదు చేయడంతో నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాస్, ఏఈ ప్రశాంత్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ కిషోర్ సంఘటన స్థలాన్ని సందర్శించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. ప్రస్తుతం స్మశాన వాటిక నిర్మిస్తున్న స్థలం పూర్తిగా బఫర్ జోన్ లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వుల కాపీలను దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్, కీసర తహసిల్దార్, కీసర ఆర్డీవో, జిల్లా కలెక్టర్లకు సమర్పించినట్లు నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాస్ తెలిపారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం చెరువు ప్రాంగణంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్ట వద్దని సూచించారు. కీసర రెవెన్యూ, నీటి పారుదల శాఖ, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నాసిక్ చెరువులోని బఫర్ జోన్ లో చేపట్టిన స్మశాన వాటిక నిర్మాణాలను తొలగిస్తామని అన్నారు. బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ లో వేసిన నిర్మాణ వ్యర్థాలతో పూడ్చి వేస్తున్న విషయాన్ని వారు గమనించారు. చెరువు ప్రాంగణంలో నిర్మాణ వ్యర్థాలను తక్షణమే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఇప్పటికే నాసిక్ చెరువులో జరుగుతున్న అక్రమ స్మశాన వాటిక నిర్మాణ పనులను నిలిపివేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించిన విషయం విధితమే. చెరువు ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల వైపు ఆసక్తి చూపాలి

- పల్లవి మోడల్ స్కూల్ చైర్మన్ మల్కా కొమురయ్య
- అంతర్జాతీయ క్రికెట్ పోటీలలో (అండర్- 16) పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థుల విజయం
- క్రీడాకారులకి ప్రతిభ నైపుణ్యం ఎంతో అవసరం

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 30): విద్యార్థులు విద్యతో పాటు క్రీడల వైపు ఆసక్తి చూపాలని పల్లవి మోడల్ స్కూల్ చైర్మన్ మల్కకొమురయ్య అన్నారు. ఈ మేరకు పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ విద్యార్థులు. ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగిన అండర్ - 16 అంతర్జాతీయ క్రికెట్ పోటీలలో పల్లవి స్కూల్ నుండి పదిమంది విద్యార్థులు భారతదేశం తరపున పోటీలలో పాల్గొన్నారు. నేపాల్ మరియు భారత్ లకు నిర్వహించిన పోటీలలో పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ విద్యార్థులు మొదటి స్థానంలో విజయం సాధించి స్వర్ణ పథకాలను గెలుచుకున్నారు. కోచ్ టి. సురేష్, పదవ తరగతి విద్యార్థి ఆదిత్య, 9వ తరగతి విద్యార్థి వరుణ్ నాయకత్వంలో జట్టు సభ్యుల సహాయంతో ఆటలోని నేర్పరితనాన్ని, మెలకువలను ఉపయోగించి గెలుపును సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మల్కాకొమురయ్య, సి ఈ ఓ మల్కా యశస్వి డైరెక్టర్ సుశీల్ కుమార్, ప్రిన్సిపల్ శ్రీమతి తనూజ చిన్నారులకు అభినందనలు తెలియజేశారు. ఇలాగే మరిన్ని పోటీలలో విజయాలను సాధిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇంతటి గొప్ప అవకాశాన్ని కలిగించిన పాఠశాల యాజమాన్యం వారికి తల్లిదండ్రులుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

PALLAVI MODEL SCHOOL
Estd. 1994

**PALLAVI MODEL SCHOOL BODUPPAL**



క్రికెట్ పోటీలలో విజయం సాధించిన పల్లవి విద్యార్థులు

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 30): పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా బడుగు,బలహీన వర్గాలకు హక్కులు కల్పించి,వారి అభ్యున్నతికి బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకటరమణ, వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఎం వెంకటయ్య, కడుమూరు ఆనందం, కర్రే భరత్ కుమార్, ఎంఈఓ హరిచంద్ర, కుల్కచర్ల పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, గోవింద నాయక్,రాథోడ్ శ్రీనివాస్ నాయక్, పెంటన్న, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులుమాలి విజయ్ కుమార్ రెడ్డి, హెచ్ సత్తయ్య,సాలేటు వెంకట్, బోర్ కృష్ణయ్య,బ్రాహ్మణపల్లిఅంబేద్కర్ యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వార్ధ రాజకీయాల కోసం ప్రజలను వేదించడం సరికాదు

- సర్వే నం-1 ప్లాటు యజమానుల ఆందోళన ఆందోళన



వ్యక్తం చేస్తున్న ఫ్లాట్ యజమానులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 30): పీర్జాదిగూడ కార్పొరేషన్ సాలార్ జంగ్ కంచ సాయిఐశ్వర్య సర్వే నం-1 ప్లాటు యజమానులు ఆదివారం ఆందోళనకు దిగారు. చట్ట పరంగ అన్ని ప్రభుత్వ నిర్మాణ అనుమతులు పొంది నిర్మాణాలు చేస్తుంటే కొంతమంది తమ స్వార్ధ రాజకీయాల కోసం రెవెన్యూ యంత్రాంగాన్ని తమపై ఊసిగొలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత అధికార కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్ రిజిస్టర్, రెవెన్యూ, మున్సిపల్ నిబంధనల ప్రకారం గృహ నిర్మాణ అనుమతులు పోంది న్యాయంగా ఇల్లు కట్టుకుంటుంటే తాజాగా రెవెన్యూ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని వారు తీవ్రంగా ఖండించారు... సర్వే నంబర్ -1 లో సీలింగ్ స్థలాన్ని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని. మరోవైపు మేయర్ అవిశ్వాసం పేరుతో తమలాంటి సామాన్య, మద్యతరగతి ప్రజలను మానసికంగా ఇబ్బందులకు గురుచేయడం రాజకీయ నాయకులకు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాటు ఓనర్లు సీలోజు సాగర్, మేకస్వామి,సుధాకర్, మోహన్ రెడ్డి, పద్మారెడ్డి,మల్లేష్,రంజిత్, రజనీకాంత్, రాములు తదితరులు ఉన్నారు.

## ఎస్‌జీటీ ఖాళీలను బదిలీలకు చూపించాలి

- యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకుల డిమాండ్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూన్ 30): ఎస్‌జీటీ తత్సమాన కెటగిరీ ఉపాధ్యాయుల బదిలీలకు పోస్టులను బ్లాక్ చేసి అప్రకటిత రేషనలైజేషన్ చేయడం సరైంది కాదని యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గౌరారం గోపాల్, నరేందర్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో ఖండించారు. రేషనలైజేషన్ పై విధానపరమైన నిర్ణయం తీసుకోకుండా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు పోస్టులను బ్లాక్ చేసిన విద్యాశాఖ అవసరమైన పాఠశాలలకు అదనపు పోస్టులను మాత్రం కేటాయించడం లేదని ఆరోపించారు. బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో లేని హేతుబద్ధీకరణను మధ్యలో చొప్పించి కేవలం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మాత్రమే అమలు చేయడం గందరగోళానికి గురి చేస్తుందన్నారు. కోర్టు కేసులను బూచిగా చూపి వేల సంఖ్యలో ఉండే ఎస్‌జీటీలకు ఆప్షన్ గడువును ఒక్క రోజే ఇచ్చి హడవుడిగా ముగించాలని చూడటం సరైంది కాదన్నారు. పాలకుల అస్తవ్యస్త విధానాల కారణంగా రాష్ట్రంలో దశాబ్ధ కాలంగా పాఠశాల విద్య పతనావస్థకు చేరువైందని ఆరోపించారు. అవే విధానాలను కొనసాగిస్తే ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, పొరపాట్లను సవరించి పారదర్శకంగా వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

### ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణ లో ఆదివారం స్థానిక ఆర్టీసీ డిపోలో పదవి విరమణ పొందుతున్న ఆర్టీసీ ఉద్యోగుల పదవి విరమణ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, పదవి విరమణ తర్వాత తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆరోగ్యవంతంగా సుఖంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న ఆర్టీసీ ఉద్యోగుల దంపతులను పూలమాలతో శాలువా కప్పి సన్మానించారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లను గుర్తించి అప్పగించిన పోలీసులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లను సి,ఈ,ఐ,ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి ఆదివారం పోలీస్ స్టేషన్ లో బాధితులకు సెల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాధవరెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సెల్ ఫోన్ల దొంగలు ఎక్కువయ్యారని, జాగ్రత్తగా ఉండాలన్నారు, సీ,ఈ, ఐ, ఆర్ పోర్టల్ ద్వారా కొన్ని ఫోన్లు మాత్రమే గుర్తించడం జరుగుతుందని, సెల్ ఫోన్ దొంగలు సెల్ ఫోన్ల విడిభాగాలను వేరుచేసి విక్రయించడం వల్ల పూర్తిస్థాయిలో గుర్తించలేకపోతున్నామన్నారు, మార్కెట్ కు వెళ్లే ప్రజలు ఏమరపాటుగా ఉండకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హనుమంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది నజీర్, శ్రీను, చిరంజీవి తదితరులు ఉన్నారు.

## శ్రీ వీర భద్రేశ్వర ఆలయంలో అన్నపూర్ణదేవి కి ప్రత్యేక పూజలు





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని క్యాతన్ పల్లి శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో గత ఆరు సంవత్సరాలు నుండి ఆనవాయితీగా అన్నపూర్ణ దేవి అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం నిర్వహంచారు కార్యక్రమంలో శివకుమార్ స్వామి కన గడ్డ బస్వరాజు సువర్ణమ్మ పెద్ద మొత్తం లో భక్తులు పాల్గొన్నారు.

## గద్వాల సంస్థాన రాజ వంశీయుల వారసులను మర్యాదపూర్వకంగా కలిసిన మత్స్యశాఖ జిల్లా చైర్మన్



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల సంస్థాన రాజ వంశీయులు కిష్టారెడ్డి బంగ్లా వారసులు అయిన విక్రమసింహారెడ్డి సుహాసిని రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా మత్స్యశాఖ జిల్లా చైర్మన్ పుల్లూరు గోపాల్ మరియు తెలంగాణ ఫిషరీస్ సొసైటీ జోగులాంబ జిల్లా కన్వీనర్ సురేష్.

## ఆటలు ఆడండి ఆరోగ్యంగా ఉండండి ఆరోగ్యమే మహాభాగ్యం





**మక్తల్ మేజర్ న్యూస్ :** జూన్ 30 జాతీయ, అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యన్.కృష్ణమూర్తి ఆదేశాల మేరకు, మక్తల్ ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో మినీ స్టేడియం గ్రౌండ్ నుండి వంద మంది బాలబాలికలు జాతీయ జెండాలని చేతబూని ఖో ఖో ఆటను ఆడండి, ఆరోగ్యంగా ఉండండి, ఆరోగ్యమే మహాభాగ్యం ,భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ నినాదాలు ఇస్తూ పురవీధుల గుండా ఖో ఖో క్రీడను ప్రజల్లో అవగాహన కల్పించుటకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా డివైయస్ఓ వెంకటేష్ శెట్టి ప్రారంభించారు.ఈ ర్యాలీలో అధ్యక్షుడు విశ్రాంత పీఈటి, బి. గోపాలం,యన్ఐయస్ ఖో ఖో కోచ్ పీడీ,బి. రూప, పిఈటిలు అమ్రేష్, దామోదర్, రమేష్,వంద మంది క్రీడాకారులు, బాలబాలికలు పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో ఖో ఖో క్రీడల్లో పాల్గొని ప్రశంసా పత్రాలు పొందిన ఇరవై ఆరు మంది క్రీడాకారులను, క్రీడాకారిణులను శాలువా, మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ నిర్వాణ కార్యదర్శి పిడి బాలరాజయ్య, యస్.టాప్ యు.శ్రీనివాసులు, సాయినాథ్, వెంకటప్ప, వెంకటేష్ బాలరాజ్, బీ.రూప , దీప, శిల్పా పుష్ప, సౌమ్య స్వరూప, బాబు, అమ్రేష్ ,దామోదర్, వెంకటేష్ , శ్రావణి, స్రవంతి వంద మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## కృత్రిమ ఆహారం అలవాట్లు వదిలి

- ప్రకృతి ఆహారం వైపు మళ్లాలి
- ఉచిత డైట్ తో సంపూర్ణ ఆరోగ్యం
- మీమాంస చైర్మన్ డాక్టర్ శివకుమార్





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి ప్రతి ఒక్కరూ కృత్రిమ ఆహారం అలవాట్లు వదిలి ప్రకృతి ఆహారం వైపు మళ్లాలని దాంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని మీమాంస స్పిరిచువల్ మరియు న్యాచురల్ రిసార్ట్ మేనేజింగ్ చైర్మన్ మరియు నిర్వాహకులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి గ్రామం సమీపంలోని రిసార్ట్ లో నిరుద్యోగ యువకులకు, ప్రజలకు ప్రకృతి హారంతో రోగాల నివారణ మరియు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు అనే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి నిత్య జీవితంలో ఆహారపు అలవాట్లు మారిపోయి ఎటువంటి పనులు చేయకుండా ప్రకృతి వైపు ఆలోచించకుండా యాంత్రికరణ పద్ధతిలో ప్రాచత్య సంస్కృతికి అలవాటు పడి రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దీనిని రూపుమాపేందుకు ప్రాకృతిక ఆహారపు అలవాట్ల వైపుకు మళ్లించేందుకు ప్రజలను చైతన్యం చేసేందుకు ఉచితంగా ఆరోగ్య నియమాలను, ప్రకృతిక ఆహారం అందించి సాధ్యమైనంతవరకు తమ వంతు సహకారాన్ని మీమాంస ద్వారా అందిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మీ మాంస నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల అందించే రైతు భరోసా పై రైతుల సలహాలు సూచనలు తెలుసుకున్న ఎమ్మెల్యే.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహాజన సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా పథకం లో భాగస్వామ్యం రైతుల యొక్క సలహాలు సూచనలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మందాడి రాజిరెడ్డి,జెడ్పిటిసి మత్రియ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్లు మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు గార్లపాటి శ్రీను,గౌరీ శంకర్, నాయకులు రామనాథం, వివిధ గ్రామాల రైతులు సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వ్యాపార సంఘం నూతన కమిటీ ఎన్నిక - నూతన అధ్యక్షునిగా గంజి కృష్ణ



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఈదమ్మ దేవాలయంలో ఆదివారం వ్యాపార సంఘం నాయకుల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి వ్యాపార సంఘం నాయకులు పాల్గొన్నారు వ్యాపార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యవర్గ నిర్వాహక సభ్యులను ఎన్నుకోవడం జరిగింది వ్యాపార సంఘంలో నూతన అధ్యక్షునిగా గంజి కృష్ణని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అందరి సమ్మతితో ప్రతి నెలలో రెండవ శనివారం నాలుగవ శనివారం వ్యాపార సముదాయాలకు సెలవు దినముగా ప్రకటించడం జరిగిందని అదేవిధంగా మండల కేంద్రము లోని ప్రజలు మరియు పరిసర గ్రామాల ప్రజలకు మిడ్జిల్ వ్యాపార సంఘం నుంచి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ రెండవ శనివారం నాలుగవ శనివారము హెూటల్లు మరియు వైద్య చికిత్స నిమిత్తం హాస్పిటల్లో మెడికల్ షాపులకు సెలవును సడలించినట్లుగా వ్యాపార సంఘం నూతన అధ్యక్షులు గంజి కృష్ణ వ్యాపార సంఘం నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘం నాయకులు సుధా బాల్ రెడ్డి రాజేశ్వర్ గంజి శేఖర్ జహంగీర్ నిరంజన్ బాల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పానగల్ ఎస్సైగా కళ్యాణ్ రావు




**పానగల్ (మేజర్ న్యూస్ ):** పానగల్ పోలీస్ ఎస్ఐగా కళ్యాణ్ రావు ఆదివారం పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. నాగర్ కర్నూల్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో పనిచేసిన ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన వేణు వనపర్తి సిసిఎస్ కు బదిలీ అయ్యారు. పానగల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కళ్యాణ్ రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పానగల్ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం తన వంతుగా కృషి చేస్తానని మండలంలోని గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు.

## సిమెంటు కడీలను ధ్వంసం చేశారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుల గ్రామానికి చెందిన ఎద్దుల శ్రీనివాస్ రెడ్డి తన వ్యవసాయ పొలంలో సిమెంట్ కడీలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన ఎద్దుల శ్రీనివాస్ రెడ్డి గ్రామ శివారులో ఉన్న తన వ్యవసాయ పొలంలో 20 రోజుల క్రితం దాదాపు 75 సిమెంట్ కడీలను జాలితో ఏర్పాటు చేసి హద్దులను ఏర్పాటు చేసుకోగా గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ఈనెల 28వ తేదీన చూసుకొని గోపాల్పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## వసతి గృహానికి సొంత భవనం నిర్మించాలి.


**- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు**




**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న బీసీ బాలుర వసతి గృహానికి సొంత భవనం నిర్మించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కెవిపిఎస్ అల్లంపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ వసతి గృహ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే చేయడం జరిగింది . ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా బీసీ బాలుర వసతి గృహం అద్దె భవనంలో కొనసాగుతుందని దీనివల్ల విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు స్నానపు గదులు లేకపోవడంతో ఆరు బయటకు పోతున్నారని జిల్లా అధికారులు స్పందించి సొంత భవనం ఏర్పాటుకు నిధులు కేటాయించి మంజూరు చేయాలని కోరారు ప్రతి ఏడాది విద్యార్థులకు రావాల్సిన ఆట వస్తువులు రావడం లేదని వసతి గృహాలు తెరచి నేటికీ రెండు వారాలు గడుస్తున్న నోటుబుక్కులు ఇప్పటివరకు విద్యార్థులకు ఇవ్వలేదని అన్నారు విద్యార్థులకు హెయిర్ కటింగ్ కోసం ప్రభుత్వం 12 రూపాయలు ఇస్తుందని కానీ ఒక విద్యార్థికి కటింగ్ ఖర్చు 80 రూపాయలు వస్తుందని కావున విద్యార్థులకు ఇస్తున్న కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### పదవి విరమణ పొందిన సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి

**- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్**



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పదవి విరమణ పొందిన సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని తెలుగువాడ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసే అనురాధ ఆదివారం పదవి విరమణ పొందడంతో సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనురాధ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని, ప్రధానోపాధ్యాయురాలుగా ఉండి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు సబ్జెక్టులు బోధన చేసేవారని కొనియాడారు. పదవి విరమణ పొందిన వారు వారి జీవితంలో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయ నాయకులు శ్రీనివాసరావు, వరప్రసాదరావు, ప్రసాద్, మహానంది నాగన్న ,చంద్రశేఖర్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం రోజు కరాటే విద్యార్థులకు మాస్టర్ సురేందర్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు మండల పరిధిలోని ఏదుట్ల గోపాల్పేట గ్రామాల విద్యార్థులు 36 మంది పాల్గొనగా 21 మంది కరాటే విద్యార్థులు ప్రతిభ కనబరిచి బెల్టులు సాధించినట్లు మాస్టర్ తెలిపారు. ఎల్లో బెల్ట్ విభాగంలో వినయ్ శ్రీశాంత్ దేవన్స్ నిఖిల్ వరుణ్ ధనుష్ చరణ్ వినయ్ కుమార్ లక్ష్మీ ప్రసాద్, ఆరెంజ్ విభాగంలో విగ్నేష్ సంతోష్ సిద్ధార్థ శివ సిద్దు, గ్రీన్ విభాగంలో కార్తీక్, బ్రౌన్ విభాగంలో శ్రీతన్ రితీష్ కార్తికేయ శానం రాజ్ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో మాస్టర్స్ శివ, డి రాజు, నిఖిల్ యాదవ్, తదితరులున్నారు.

## అల్లంపూర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

**- అలంపూర్ లోనే వసతి గృహాలను కొనసాగించాలి**

**- సిపిఎం జిల్లా నాయకులు జి.రాజు**




**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, ఇంటర్మీడియట్ బాలబాలికల వసతి గృహాలను అలంపూర్ లోనే కొనసాగించాలని సిపిఎం జిల్లా నాయకులు జి.రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని తెలంగాణ హరిత టూరిజం అతిథి గృహంలో ఆదివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ... సుదీర్ఘకాలంగా అలంపూర్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకే 2008, 2012 లో ఇంటర్మీడియట్ అమ్మాయిలకు అబ్బాయిలకు సంబంధించిన వసతి గృహాలను అలంపూర్ లో ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అబ్బాయిలు 57 మంది, అమ్మాయిలు 32 మందితో వసతి గృహాలు కొనసాగాయని, ఇప్పుడు తక్కువ సంఖ్య ఉన్నారని వసతి గృహాలను అయిజ మండలానికి మార్చాలనుకోవడం సరైనది కాదని అన్నారు. అలంపూర్ పట్టణంలో ఇంటర్మీడియట్ అమ్మాయిలకు, అబ్బాయిలకు వసతి గృహాలు ఉన్నట్లు గ్రామాల్లో ఉన్న తల్లిదండ్రులకు విద్యార్థులకు కూడా సరిగా తెలియని పరిస్థితి ఉందన్నారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కరపత్రాల ద్వారా వసతి గృహాలపై అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్యే విజయుడు కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన, అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు చెప్పినప్పటికీ వసతి గృహాలను అలంపూర్ లోనే కొనసాగిస్తున్నట్లు అధికారులు ఎలాంటి ప్రకటన ఇవ్వలేదన్నారు. వంద పడకల ఆసుపత్రి ఇలాగే పోయిందన్నారు.బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు స్పందించి అలంపూర్ పట్టణంలోనే వసతి గృహాలను కొనసాగిస్తున్నట్లు ఉన్నతాధికారుల నుండి ఆర్డర్ కాపీని తెప్పించి ప్రజలకు తెలియజేయాలన్నారు. సొంతభవనాలు లేని చోట డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తున్నారు కానీ అలంపూర్ లో సొంతభవనాలు ఉన్న డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం లేదన్నారు. డిగ్రీ కళాశాలను మంజూరు చేయడం వల్ల వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అలంపూర్ చౌరస్తాలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలంపూర్ చౌరస్తాలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే విజయుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. భారత మాల రహదారిలో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 25 లక్షల రూపాయలు చొప్పున పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరద బాధితులకు కేటాయించిన ప్లాట్లను పంపిణీ చేసి, పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని తెలిపారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బి.నరసింహ, నాయకులు నాగరాజు, ఆశన్న పాల్గొన్నారు.

## వర్షం కోసం ఎదురుచూస్తున్న పంట మొక్కలు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మృగశిర కార్తితో వర్షాకాలం ప్రారంభమై తొలకరి పలకరిస్తుందని ఆశించిన రైతులకు నిరాశే ఎదురవుతుంది. జూన్ మొదటి వారంలోనే తొలకరి పలకరించాల్సినప్పటికీ నైరుతి రుతుపవనాలు ఆలస్యంతో రెండు వారాలైనా వర్షాలు పడకపోవడంతో ఖరీఫ్ సీజన్ వెనకే వెళ్తుంది. రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్ మే నెలలో కృష్ణ అకాల వర్షాలతో రైతులు ఈ ఏడాది ముందుగానే దుక్కులు దున్ని పంట పొలాలని సిద్ధం చేశారు. తొలకరి పై ఆశతో మే చివరివారం నుంచి జూన్ మొదటి వారం వరకు చాలా ప్రాంతాలలో రైతులు పత్తి కంది మొక్కజొన్న విత్తనాలు నాటారు. 20 25 రోజులు గడిచిన వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో వర్షం కురిసిన మొలకెత్తి అవకాశం లేదని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. దిగుబడి నిచ్చే పేరున్న కంపెనీల విత్తనాలను అధిక ధర చెల్లించి కొనుగోలు చేశామని ఎండల తీవ్రతతో అక్కడక్కడ చిరుజల్లులు మోస్తారు వర్షం కురుస్తున్న విత్తనాలు విత్తె వీలులేక రైతుల పరిస్థితి అంతా ఇంతా కాదు సాధారణంగా తొలకరి వర్షాలు కురిస్తే జూన్ మొదటి వారం నుంచే అరుతడి మెట్ట పంటల సాగు ఆరంభం అవుతుంది. కానీ ఈ ఏడాది రెండో వారం వరకు వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. ఇక కౌలు రైతుల పరిస్థితి మరి దారుణంగా ఉంది. పంటలు సరిగ్గా పండకపోతే కవులు డబ్బులు పెట్టుబడులతో అప్పుల పాలవుతామన్న భయం వారిలో పంట భూములన్ని చదును చేసి పంటల సాగుకు సిద్ధమైన రైతులు వర్ణ దేవుడి కరుణకై ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. సకాలంలో వర్షాలు కురిస్తే ఈపాటికి విత్తనాలు పూర్తిగా అయ్యేవని రైతులు చెబుతున్నారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కాలం కలిసి రావడం లేదు.

## మేఘాన్న అభయ హస్తం ద్వారా ఆర్థిక సాయం



**రేవల్లి మేజర్ న్యూస్ :** చీర్కపల్లి గ్రామానికి చెందిన పోతులపల్లి మన్నెమ్మ మహిళ ఆదివారం రోజున అనుకోకుండా మృతి చెందడం జరిగినది. ఇట్టి విషయాన్ని ఉమ్మడి గోపాల్ పెట్, రేవల్లి మండలాల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి కి గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలుపగా, ఆయన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి యొక్క మేఘాన్న అభయ హస్తం ద్వారా మృతురాలికి ప్రగాఢ సానుభూతి తెలియజేసుకుంటూ, వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటు, మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి గ్రామ కాంగ్రెస్ నాయకులు ద్వారా చనిపోయినటువంటి పోతులపల్లి మన్నెమ్మ కుటుంబానికి ఆసరాగా ఆమె కుమారుడు కేశవులు కి 5000 రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చీర్కపల్లి గ్రామ అధ్యక్షులు పరశురాములు, జమ్మి మల్లేష్, గడ్డమీది రాములు, బంకలు నాగ శేషయ్య ,దొడ్ల చిన్నయ్య దొడ్ల కాసిం జి వెంకటస్వామి పి రవి నాగరాజు ,దొడ్ల వెంకటస్వామి, జీకే రాజేష్ , అయ్యప్ప రెడ్డి ,రామకృష్ణ స్వామి రెడ్డి ,ఇంకా గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది.

## త్వరలో గులాబీ పార్టీ ఖాళీ

**- కాంగ్రెస్ నాయకులు మలిదశ ఉద్యమకారులు మండ్ల దేవన్న నాయుడు**




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి పాలమూరు జిల్లా( బి ఆర్ ఎస్) కారు పార్టీ ఖాళీ అవుతుందని, కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు బి ఆర్ఎస్ నేతలు ఆసక్తిగా ఉన్నారని కాంగ్రెస్ నాయకులు మలిదశ ఉద్యమకారులు మండ్ల దేవన్న నాయుడు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోచారం శ్రీనివాస్ రెడ్డితో కాంగ్రెస్ లోకి బీఆర్ఎస్ నేతల వలసలు మొదలయ్యాయని , త్వరలో ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరతారని ఆయన జోస్యం చెప్పారు. గత పది సంవత్సరాలు అధికారం చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లాలో నుంచి బి ఆర్ఎస్ రెండు స్థానాలు గెలవడం జరిగిందని, ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారంలో కేసీఆర్ తీరు వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్లుందని ఆయన ఎద్దేవా చేశారు. కేసీఆర్కు మతి కూడా తప్పిందని, అసలు ఫిరాయింపులకు పునాదులు వేసింది కేసీఆర్ కాదా?" తాజా పిరాయింపులతో, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 గెలిచిన 39 స్థానాల నుండి బి ఆర్ఎస్ బలం 32 కు పడిపోయిందని ఆయన విమర్శించారు. కెసిఆర్ ఉమ్మడి పాలమూరు మంత్రుల విధానాలు కొంప ముంచాయని, త్వరలో గులాబీ పార్టీ ఖాళీ అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# పడకేసిన పంచాయతీ పాలన

● నిధులు మంజూర్ కాక భారంగా మారిన పంచాయతీల పాలన



ఖాజాఅహ్మద్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 30): సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తి కావడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది. కొడంగల్ మండలంలో మొత్తం 26 గ్రామ పంచాయతీలు ఉండగా పెద్ద గ్రామ పంచాయతీలకు మండల స్థాయి అధికారులు, చిన్న పంచాయతీలకు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రత్యేకాధికారులను నియమించారు. పంచాయతీల నిర్వాహణ చూసుకోవాల్సిన అధికారులు చుట్టపు చూపుగా వచ్చి వెళ్లడంతో పాలన సక్రమంగా కొనసాగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగా పంచాయతీ కార్యకలపాల భారం అంతా పంచాయతీ కార్యదర్శులపై పడింది. ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైనప్పటి నుంచి గ్రామాల్లో సమస్యలు ఎక్కడిక్కడే తిష్ట వేస్తున్నాయే ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రత్యేకాధికారులు సర్పంచ్‌ల నుంచి బాధ్యతలు స్వీకరించడంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం కారణంగా పంచాయతీ పాలన గాడి తప్పిందని చెప్పవచ్చును. ఇందుకు తోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీల నిర్వాహణ కోసం నిధులు రావాల్సి ఉండగా నేటికీ విడుదల కాకపోవడంతో పంచాయతీ పాలనను కార్యదర్శులు పర్యవేక్షించాల్సిన దుస్థితి నెలకొంది. పరిపాలన భారంగా మారడంతో పాటు అధికారుల వత్తిడి పెరుగుతుంది. కార్యదర్శులకు తప్పని ఇబ్బందులు ఓ వైపు ప్రజా సమస్యలు, మరో వైపు అధికారుల వత్తిడితో పంచాయతీ కార్యదర్శులు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే పలువురు పంచాయతీ కార్యదర్శులు


దర్మాపూర్‌లో సైడ్ డ్రైనేజీ లేక రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

వారి బాధలు చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. కార్యదర్శులకు వచ్చే వేతనాలతో పంచాయతీ పాలనకు ఖర్చు పెట్టడంతో కుటుంబ పోషణ భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగంపై ఆధారపడి జీవిస్తున్న తమ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వాపోతున్నారు. పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు ఈ భారం ఎలా మోయాలో కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ఎన్నికలపై నిర్ణయం తీసుకోవడంతో పాటు నిధులు విడుదల చేయాలని పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు.

పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం పడుతుంది. ఏ చిన్న సమావేశాలు నిర్వహించాలన్నా ఖర్చును కార్యదర్శులు భరించాల్సి వస్తుంది. పంచాయతీల్లో జనాభాకనుగుణంగా నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి ఈ నిధులు నిలిచిపోయాయి. ఇప్పటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూర్ కాకపోవడంతో పంచాయతీలకు వచ్చే ఇంటి, కుళాయి, ఇంటి నిర్మాణం, వ్యాపార సముదాయాల పన్నులతో సమకూర్చుకొని పలు పంచాయతీలు కాలం వెళ్లదీయగా, చిన్న పంచాయతీలకైతే ఎలాంటి ఆదాయం ఉండదు. కేవలం ప్రభుత్వం నుంచి వచ్చే నిధులపై ఆధారపడి కిస్టులు, డీజిల్, విద్యుత్ బిల్లులు, వీధి దీపాలు, పారిశుధ్య పనులు, కార్మికుల వేతనాలు లాంటి ఆర్థిక వనరులు లేక కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీల్లో వివిధ కార్యక్రమాల నిర్వాహణకు కార్యదర్శులు తలకు మించిన భారంగా ఉండటంతో అవస్థలు ఎదుర్కొంటున్నారు. కార్యక్రమాల నిర్వాహణకు అప్పులపాలై ఇబ్బందులు పడుతున్నామని పలువురు పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.

# పరిగిలో అర్ధరాత్రి దొంగల హల్ చల్

● టీచర్స్ కాలనిలో ఆరు ఇళ్లలో వరుస చోరీలు


పరిగి లో దొంగతనం చేసిన ఇంట్లో చెల్లచెరుగ వేసిన వస్తువులు


దొంగతనం జరిగిన ఘన స్థలం పరిశీలిస్తున్న పరిగి ఎస్సై సంతోష్ కుమార్

పరిగి మేజర్ న్యూస్ (జూన్ 30)ః పరిగి పట్టణంలో టీచర్స్ కాలనీలో ఆరు ఇళ్లల్లో శనివారం అర్ధరాత్రి ఇల్లు తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లనే టార్గెట్ గా చేస్తూ దొంగలు దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తుంది. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పట్టణం లోని టీచర్స్ కాలనీలో ఆదివారం ఉదయం అర్ధరాత్రి చోరీ వెలుగులోకి వచ్చింది. కాలనీకి చెందిన బద్రునాయక్ ఇంట్లో (12.5) పన్నెండున్నరా తులాల బంగారు ఆభరణాలు, లక్ష.25 వేల నగదు, వెండి ఆభరణాలు చోరీ జరిగినట్లు ఇంటి యజమాని తెలిపాడు. అంతకు ముందు ఐదు ఇళ్లలో చోరీలు జరిగాయి. మంజునాథ్ ఇంట్లో రెండు మాసాల బంగారంతో పాటు రూ.4000 నగదు చోరీ జరిగింది. సంచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు నిర్వహించారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి వేలి ముద్రల సేకరణా పనిలో పడ్డారు. కాలనీల్లో మొత్తం ఆరు ఇళ్లలో చోరీలు జరగడంతో కాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. పోలీసుల నిఘా వైఫల్యం కంటికి కనబడుతుందని కాలనివాసులు వాపోతున్నారు.పోయిన నగదును , నగలను దొంగలను వెతికి పట్టుకోని ఇప్పించాలని బాదితులు కోరుతున్నారు. ఈ ఘటన పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 21 మంది విద్యార్థులు రాష్ట్ర క్రీడా పోటీలకు ఎంపిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 30)ః మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా నుంచి 21 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇందులో, 13 మంది బాలురు, 8 మంది బాలికలు న్నారు. తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ లో నాలుగో తరగతి ప్రవేశాల కోసం ఈ నెల 29న హకీం పేట స్పోర్ట్స్ స్కూల్ లో ఎంపిక పోటీలు జరిగిన విషయం తెలిసిందే. ఇందులో, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల నుండి ఎంపిక చేసిన అభ్యర్థులున్నారు. జిల్లా నుంచి ఎంపికైన 13 మంది బాలురు, 8 మంది బాలికలు జూలై 11న జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరు కానున్నారని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జి.వి.గోపాల్ రావు తెలిపారు.


మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి నాలుగో తరగతి ప్రవేశాల పోటీలకు ఎంపికైన విద్యార్థులు

## డిసిసి అధ్యక్షుడు టిఆర్ఆర్‌ను కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



పరిగి మేజర్ న్యూస్ (జూన్ 30)ః వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డిని ఆదివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. టిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన కాలే యాదయ్య ఇటీవల ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసినదే.

## ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

● ఎంపీడీవో నర్సిములు



ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 30)ః జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో నర్సిములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రజావాణి జూలై 1 నుండి ప్రారంభం అవుతుందన్నారు. ఈ యొక్క ప్రజావాణి నందు ప్రజలు ఏమైనా సమస్యలు ఉన్నచో లిఖిత పూర్వ దరఖాస్తులు తీసుకొని ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో ఇచ్చినట్లయితే సంబంధిత శాఖ అధికారులకు ఫార్వర్డ్ చేసి సమస్య పరిష్కారానికై చొరవ తీసుకుంటామని ఆయన తెలిపారు.

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ


పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి

ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 30)ః మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులందరూ సమావేశానికి హాజరై రైతు భరోసా పై నిర్వహించే అభి ప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలపాలం అన్నారు. ఈ సమావేశాన్ని జిల్లా సహకారాధికారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.కావున ప్రతి గ్రామం నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాన్ని తెలపాలన్నారు.

## నేడు తాండూరులో డివిజన్ స్థాయి ప్రజా వాణి కార్యక్రమం

● ఆర్డీవో శ్రీనివాస్ రావు వెల్లడి


ఆర్డీవో శ్రీనివాస్ రావు

తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 30)ః తాండూరు డివిజన్ స్థాయి ప్రజా వాణి కార్యక్రమం నేడు సోమవారం నాడు తాండూరు టౌన్ లో నీ ఆర్డీవో కార్యాలయంలో ఉంటుందని తాండూరు ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. డివిజన్ స్థాయి ప్రజా వాణి కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ఈ సెగ్మెంట్‌లోనీ ప్రతి మండల కేంద్రములో కుడా ప్రజా వాణి కార్యక్రమం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం యదావిధిగా కొనసాగుతుంద అన్నారు. ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సాగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అని ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.

# వైద్య వృత్తి ఓ అద్భుతం

● మానవ సేవే మాధవ సేవ ● ప్రాణం పోసే సదవకాశం వైద్యుడిదే ● వైద్య పితామహుడు 'బిసి రాయ్'




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 30)॰ మానవ సేవే మాధవ సేవ అనే నానుడివైద్యుల నుంచి పుట్టిందని గర్వంగా చెప్పవచ్చు. కనిపించని భగవంతునికి కంటే ఆరోగ్యం బాగుచేసే వైద్యుడినే భగవంతుని తో సమానంగా ప్రజలు ఆరాధిస్తారు. అలాంటి దర్శానికతకు నిలువెత్తు నిదర్శం బి సి రాయ్. అందుకే ఆయన చరిత్రలో చిరస్మరణీయులు గా చిరస్థాయిగా నిలిచారు. అలాంటి గొప్ప మహానుభావుడి అడుగుజాడలలో నడిస్తే జీవితానికి, వైద్య రంగానికి సార్ధకత వుంటుందని వైద్యులు చెబుతున్నారు. పవిత్రమైన వైద్య వృత్తిని చేపట్టిన నేటి, రేపటి వైద్యులు, వైద్యులను ఆరాధిస్తున్న ప్రజల కోసం డాక్టర్స్ డే ప్రాముఖ్యత గురించి సూర్య ప్రత్యేక కథనం... ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే మహోన్నతమైన సంకల్పంగల గొప్ప వ్యక్తి డాక్టర్: బిధాన్ చంద్ర రాయ్ వైద్య పరంగనే గాక రాజకీయం గాను ప్రతిభను కనపరిచిన మానవతావాది గాను, ప్రజ్ఞాశాలిగా చెప్పవచ్చు. ఆయన జీవితంలో వైద్య, రాజకీయ రంగాల్లో ఎన్నో ఉన్నత పదవులనుఅధిరోహించారు. తన జీవితాన్ని వైద్యరంగానికి అంకిత మిచ్చిన మహె?న్నత వ్యక్తి బి సి రాయ్ జన్మదినం, వర్ధంతి సందర్భంగా వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం. అలాంటి మహె?న్నత వ్యక్తిని గుర్తు చేసుకోవడం సముచితంగా ఉంటుంది. వైద్య వృత్తిని పవిత్రంగా భావించిన డాక్టర్: బి సి రాయ్ జాతిపిత మహాత్మాగాంధీ కి వ్యక్తిగత వైద్యుడిగా పని చేశారు. ప్రజలకు వైద్యం అందించడాన్ని జీవితాశయంగా ఎంచుకున్నారు. బీహార్ రాష్ట్రంలోని బంకి పూర్లో ప్రకాష్ చంద్ర రాయ్, అగోర కామినీదేవి దంపతులకు రాయ్ 1882 జులై 1న జన్మించారు. ఆయన 1906లో ఎల్ఎంఎస్ ఉత్తీర్ణుల య్యారు. 1908లో ఎమి పాసయ్యారు. 1911 లో ఎస్ఆర్సీ పీ పరీక్ష, అదే సంవత్సరం లో ఎస్ ఆర్సీపీ పరీక్షలో ఉత్తీర్ణుల య్యారు. మాతృ దేశానికి తిరిగొచ్చి గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ కలకత్తా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలను నిర్వహించారు. 1922 నుంచి 1929 వరకు కలకత్తా మెడికల్ జర్నల్ కు ఎడిటర్ గా పనిచేశారు. 1929–30 సంవత్సరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు. 1931లో కలకత్తా కార్పొరేషన్ కు మేయర్ గా ఎన్నిక య్యారు. 1937–38లో ఐఎంఎ ప్రెసిడెంట్ గా పని చేశారు. 1938లో బెంగాల్ ప్రావిన్సియల్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1940లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రథమ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1941 నుంచి 1945 వరకు కలకత్తా యూనివర్శిటీకి వైస్ ఛాన్స్ లర్ గా ఎన్నికయ్యారు. 1947లో ఉత్తరప్రదేశ్ గవర్నర్ గా నియమితులయ్యారు. 1948 జనవరి 23న పశ్చిమబెంగాల్ ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1962 జులై 1న డాక్టర్: బిధాన్ చంద్ర రాయ్ మృతి చెందారు.ఆయన జీవిత గమనంలోఅనుక్షణం ప్రజా సేవకు ప్రాధాన్యతనిచ్చి మా నవతావాదాన్ని చాటిన సేవా ప్రదాత డాక్టర్: బిసి రాయ్ ని నేడు స్మరించుకుందాం.. ఆయన అడుగు జాడల్లో ప్రతి వైద్యుడు నడిచి ప్రజా సేవలో పాత్ర వహించాలని కోరుకుందాం.


డాక్టర్: బిధాన్ చంద్ర రాయ్

# రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం

● యాలాల సహకార సంఘం చైర్మన్ గురురాల సురేందర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (జూన్ 30)॰ మండల కేంద్రంలో రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో రైతువేదికలో రైతులతో రైతు భరోసాపై ప్రజల అభిప్రాయ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా పథకంపై విధివిధానాలను రూపొందిస్తుందని సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి రైతు వేదికలో రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ స్వీకరించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు తీసుకున్న పంట రుణాలను వెంటనే రుణమాఫీ చేసిన రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందు లేకుండా చూడడమే తమ ధ్యేయమని అన్నారు. పలు రైతులు మాట్లాడుతూ ఐదు ఎకరాల నుంచి పది ఎకరాల వారికి రైతు భరోసా పథకం ఇస్తే చిన్న కారు సన్న కారు రైతులకు ఆన్యాయం జరుగుతుందని ప్రభుత్వ ఉద్యోగులు ఐటి కట్టే వారికి వెంచర్లకు భరోసా వర్తింపుచేయరాదని సూచించారు. రైతుల యొక్క అభిప్రాయ సేకరణ చేర్మెన్ సురేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశానికి ముఖ్య ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మండల వ్యవసాయ అధికారి యాదగిరివివిధ గ్రామాల రైతులు సహకార సంఘం సిబ్బంది డైరెక్టర్లు,బెన్నూర్ ఎంపీటీసీ లక్ష్మప్ప,తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పూర్వ విద్యార్థుల గ్రూప్ ఫోటో.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 30) : ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ముప్పైఏడేళ్ళ తర్వాత ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకొని మదుర జ్ఞాపకాలను పంచుకున్నారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986–87 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ తులిప్స్ హోటల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాల వేసి, అనంతరం నాటి ఉపాధ్యాయులకు పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను బహుకరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. 37ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో పూర్వ విద్యార్థుల ఆనందోత్సవాలకు అవదులు లేకుండా పోయాయి. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్, ఉపాధ్యాయులు సింగలాచారి, కృష్ణమూర్తి, బచ్చు మారయ్య గుప్త, చింతపండు సంజీవయ్య, లక్ష్మీ నర్సమ్మ, సుశీల, వెంకట్ రాంరెడ్డి, రమేష్, పోచిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు సల్వాద్రి ఎల్లయ్య, కార్యక్రమం వక్త టి.మురళీ కృష్ణ, కార్యక్రమం నిర్వాహకులు బి.సత్యనారాయణ, కొంతం నర్సింహా రెడ్డి, ముల్లి జంగయ్య యాదవ్, వేణుగోపాల్, మేకల పద్మారావు, వేముల కేశవనాథం గౌడ్, మచ్చ సుధాకర్, బచ్చు ప్రమోద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.


పాల్గొన్న ఉపాధ్యాయులు.

# నాగారం పాఠశాలలో వరుస దొంగతనాలు

● దొంగతనానికి పాల్పడుతున్నది ఎవరు..?
● నెల రోజుల్లో రెండుసార్లు చోరీ


డోరును పగలగొట్టిన దృశ్యం


నాగారం ప్రభుత్వ పాఠశాల

ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 30)॰ మండల పరిధిలోని నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి.అయితే ఈ దొంగతనాలు ఎవరు చేస్తున్నారు.ఇంతకు గ్రామస్తులు ఎవరైనా దొంగిలిస్తున్నారా?లేదా ఉపాధ్యాయుల హస్తం ఏమైనా ఉందా ?అనే అనుమానాలు గ్రామ ప్రజలలో వ్యక్తం అవుతున్నాయి.గత నెల లో విద్యార్థులు ఆడుకునే ఆట వస్తువులను కిటికీలు,డోర్ పగలగొట్టి దొంగిలించినట్లు ఆలస్యంగా వెలుగు చూసింది. అయితే శనివారం పాఠశాలలో డోర్ ని పగులగొట్టి ఫ్యాన్లను దొంగిలించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అయితే ఈ సంఘటన గత నాలుగు రోజుల క్రితం జరిగినట్లు స్థానిక ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే నాలుగు రోజులైనా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఎందుకు చేయలేదు అనే అనుమానాలు గ్రామస్తులలో వ్యక్తం అవుతున్నాయి. అయితే ఇలా తరచుగా దొంగతనాలు జరుగుతున్న పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసులు ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇంతకుముందున్న ప్రధానోపాధ్యాయుడు గత నెలలో దొంగతనం జరిగినా దానిపై ఎందుకు దృష్టి సాధించలేరు.అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.దీంతో ఉపాధ్యాయుల హస్తం ఏమైనా ఉందా అనే అనుమానాలు ప్రజలలో వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా మండల, జిల్లాస్థాయి అధికారులు పాఠశాల ను పరిశీలించి అక్కడ ఏ వస్తువులు దొంగిలించ బడ్డాయి అనేది తెలపాలని ప్రజలు అంటున్నారు.

# సిఐ నాగరాజు ను కలిసి సన్మానించి

## శుభాకాంక్షలు తెలిపిన గుడ్ల శ్రీనివాస్ మహారాజ్

బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 30):

మీర్పేట్ పోలీస్ స్టేషన్ నూతనంగా వచ్చిన సీఐని కలిసి శుభాకాంక్షలు తెలిపిన గుడ్ల శ్రీనివాస్ మహారాజ్. రాచకొండ కమిషనరేట్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ ఓ ) నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన నాగరాజు ను మర్యాదపరంగా కలిసిన బడంగ్పేట్ దావుత్ ఖాన్ గూడ సర్వేనెంబర్ 2 భూ బాధితులు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్,కర్రె ంమేష్, గుడ్ల మహేందర్, రొడ్డ యాదయ్య, కర్రె ఉమాకాంత్, తదితరులు కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.



## నారాయణపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గద్దె గూడెం నవీన్



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గద్దె గూడెం నవీన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లా స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి నియమించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి చేతుల మీదగా నియామక పత్రం తీసుకోవడం జరిగిందని తెలిపారు. నారాయణపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు నాపై నమ్మకం ఉంచి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన తెలియజేశారు.

## రాఘవేందర్ రెడ్డి కి ఘనంగా సన్మానం



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మండలంలోని గార్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ (అడ్వకేట్ )రాఘవేందర్ రెడ్డి కి గ్రామస్తులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గార్లపాడు గ్రామానికి చెందిన నేను హైదరాబాదు హైకోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న నన్ను కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ గా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. నాపై నమ్మకం ఉంచి లీగల్ సెల్ కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి ,మల్లికార్జున్ గౌడ్, గోపాల్, మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీహరి గౌడ్ ,రవి, వెంకటయ్య గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అందజేత



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ జిల్లా కేంద్రం లోని ప్యారడైజ్ కన్వెన్షన్ హాల్ లో గౌడ ఉద్యోగులు , విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి , ఇంటర్మీడియట్, ఐ ఐ ఐ టి, నీట్ లో ప్రతిభ సాధించిన గౌడ విద్యార్థులకు మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ప్రశంసా పత్రం, నగదు బహుమతి ఇచ్చి సన్మానించడం జరిగింది. అదేవిధంగా పదోన్నతి పొందిన ఉద్యోగులను సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, గ్రేట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తూర్ వెంకట స్వామి గౌడ్, సాయిలు గౌడ్, రాష్ట్ర గౌడ హాస్టల్ అధ్యక్షులు చక్రవర్తి గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, పురుషోత్తం గౌడ్, శ్రీధర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, వెంకటయ్య గౌడ్, మధుబాబు గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఉచిత కంటి వైద్య శిబిరం

మక్తల్ మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షుడు అంబాదాస్ రావు తెలిపారు. విజన్ చైర్మన్ లయన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో,యాభై ఏళ్లు వయస్సు దాటిన వారు కంటి సమస్యలతో బాధపడేవారు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న లయన్స్ క్లబ్ భవనానికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ఉదయం 9 గంటల వరకు రావాలని సూచించారు. మఖ్తల్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంబదాస్ రావు అన్నారు.

# మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

- అలంపూర్ టు హైదరాబాద్ పాదయాత్ర చేపట్టిన..
- పర్యావరణ ప్రేమికుడు, స్నేక్ సొసైటీ అధ్యక్షులు కృష్ణ సాగర్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. అనే కార్యక్రమంతో అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపట్టిన పర్యావరణ ప్రేమికుడు.. స్నేక్ సొసైటీ అధ్యక్షులు, వనపర్తి జిల్లాలో హోంగార్డుగా పనిచేస్తున్న కృష్ణ సాగర్ పాదయాత్ర ఆదివారం రాజాపూర్ మండల కేంద్రానికి చేరుకోవడంతో పాదయాత్రకు రాజాపూర్ మండల కేంద్రంలో ఘన స్వాగతం లభించింది. బిజెపి రాజాపూర్ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కృష్ణ సాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని పిలుపునిచ్చారు. అలాగే నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కృష్ణ సాగర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, నాయకులు బుగ్గయ్య, యాదగిరి, రమేష్, రామకృష్ణ, ఏబీవీపీ బాల్ రాజ్, పవన్, సంతోష్, శేఖర్, బుచ్చిబాబు, శ్యాంసుందర్, అన్వర్, రాము, శ్రీను, ఆర్మీ రమేష్, మల్లేష్, కార్తిక్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పౌర హక్కులపై అవగాహనా కల్పించిన పోలీసు, రెవిన్యూ అధికారులు...





**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుంది. అందుకు నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత , వినియోగించే విదానం ల గురించి, పిఓఎ(పోక్సో చట్టం), పిసిఆర్ (పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి కి ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమము..

- చట్ట సభలో ప్రజాగొంతూకై సమస్యలు వినిపించాలి - ఎస్. రాజేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే



నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్ : ఆదివారం జిల్లా కేంద్రం సింగారం ఎక్స్ రోడ్ నందు బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం లో నూతనంగా ఎన్నికైన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా మాజీ శాసనసభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సంధ్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా లో దాదాపు 1432 మంది ఎంపిటిసి లు జెడ్పీటీసీలు 14 మంది మాజీ ఎమ్మెల్యే ల సహకారం లో ఎమ్మెల్సీ ని గెలిపించుకున్నమని చట్ట సభలో 14 నియోజక వర్గాల ప్రజల గొంతుకై ప్రాంతాల అభివృద్ధి కోసం సమస్యలు లెవనెత్తలని, ఎంతో కోట్లాది తెచ్చుకున్న నారాయణపేట జిల్లాను రద్దు చేస్తారని అంటున్నారు అలా జరగకుండా చూడవలసిన బాధ్యత కూడా ఉంది అని అన్నారు. ప్రతి ఒక్కరు సైనికులుగా పోరాడి గెలిపించుకున్న నారాయణపేట ప్రజలు పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా అంట అనే హామీ ఇస్తూ ఇంత మంచి కార్యక్రమం జరిపించినందుకు ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో, తెలంగాణా రాష్ట్ర నారాయణపేట నియోజకవర్గ తొలి శాసనసభ్యులు, జిల్లా బి.ఆర్.యస్. పార్టీ అధ్యక్షులు యస్ రాజేందర్ రెడ్డి, ధౌల్తాబాద్ జెడ్పీటీసీ మహిపాల్ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన మున్సిపల్ కార్మికుడు దాసర్ల వెంకటయ్య గత వారం రోజులకి క్రితం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు ఆదివారం వెంకటయ్య నివాసానికి చేరుకుని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757